తుఫాను బాధితులను ఆదుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మిచౌంగ్ తుపాను కారణంగా చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని, వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులంతా ఇంచుమించుగా పంట చేతికొచ్చిందనే సమయానికి ఇటువంటి తుఫాను వల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక మంది రైతులు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే పంట పండించడానికి అనేక ఇబ్బందులు పడ్డారని, తీరా చేతికొస్తుందనుకుంటే తుఫాను కారణంగా కళ్ళముందే పంట నీటిపాలైన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 3 ఎకరాలకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది అన్నారు. ముఖ్యంగా ఎస్ కోట ఎల్‌కోట భోగాపురం నెల్లిమర్ల గరివిడి తదితర ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదు కావడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే వీరికి నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటనలకు పరిమితం కాకుండా రైతులను ఆదుకోవడంలో ఆసక్తి చూపించాలన్నారు వ్యవసాయ అధికారులతో జిల్లాలో పంట నష్టపరిహారం వివరాలను వెంటనే సేకరించి వారి వివరాలు ప్రభుత్వానికి తెలపాలన్నారు.

తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు

ప్రతీ ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం ప్రజలు ఎవ్వరూ అధైర్యపడొద్దు

జెడ్పీ చైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-గుర్ల: రైతులను అన్ని విధాల ఆదుకుంటామని, తేమశాతంతో సంబంధం లేకుండా ప్రతీ ధాన్యం గింజ కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విజయనగరం జిల్లాలోని చీపురుపలి&, గుర్ల మండలం గుర్ల గ్రామంలో గురువారం పర్యటించి దెబ్బతిన్న వరి పొలాలు, ధాన్యం రాశులు పరిశీలించి రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి, రైతుల సమస్యలగురించి అడిగి తెలుసుకున్నారు. రైతులను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ.. మిచోంగ్ తుఫాన్ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతాంగానికి అండగా ఉంటామన్నారు. ఎన్యుమరేషన్ బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి పంట నష్టం వివరాలు నమోదు చేసుకుని, అంచనాలు రూపొందించి, రైతులకు పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తేమశాతంతో సంబంధం లేకుండా రైతుల నుండి ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఆన్ లైన్లో 1.37 లక్షల మెట్రిక్ టన్నులు, ఆఫ్‌లైన్‌లో 1.10 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇప్పటివరకు రైతులకు రూ.1070 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు వేగంగా చెల్లింపులు చేస్తామని, రెండు, మూడు రోజులకోసారి రైతులకు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకుంటామని, రవాణా, హమాలీ చార్జీలు సత్వరమే చెల్లించుటకు చర్యలు తీసుకుంటామన్నారు.కౌలుదారి రైతులు సొసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని జిల్లా పరిషత్ చైర్మన్ సూచించారు. అక్కడక్కడ మినుము పంట కూడా నీట మునిగి దెబ్బతిన్నదనీ ఆదుకోవాలని రైతులు మంత్రిని కోరగా, సబ్సిడీపై మినుము విత్తనాలు మళ్లీ రైతులకు అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, పలాస పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి శీర అప్పలనాయుడు, పశుగణ అభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, ఎంపీడీవో కళ్యాణి, తాసిల్దార్ పద్మావతి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

చీపురుపల్లి : మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లి మండలంలో ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మిచోంగ్ తుఫాన్ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతాంగానికి అండగా ఉంటామన్నారు. . అక్కడక్కడ మినుము పంట కూడా నీట మునిగి దెబ్బతిన్నదనీ ఆదుకోవాలని రైతులు మంత్రిని కోరారు. అనంతరం చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న పంటను పరిశీలించి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే ధాన్యాన్ని మిల్లులకు తరలింపు చేసినందుకు ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ పేరిపి గ్రామంలో రైతుకు ట్రక్ షీట్ను అందజేశారు.

పంటనష్టాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

రైతులకు న్యాయం చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: మిచౌంగ్ తుఫాన్ ఉధృతికి దెబ్బతిన్న వరి పంటను మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి గురువారం పరిశీలించారు. మండలంలోని కొత్తసింగ రాయి, సోంపురం గ్రామాల్లోని రైతుల పొలాల్లోకి వెళ్లి వరిపంట ఏమేరకు దెబ్బతిందో క్షుణ్ణంగా పరిశీలించి విచారం వ్యక్తం చేసారు.కోసిన పంటతో పాటు పొలాల్లో కుప్పలుగా వేసి ఉంచిన వరి చేను కూడా పూర్తిగా నీటిలో మునిగిపోయి దెబ్బతిందని రైతులు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారికి వివరించడంతో ఆమె విస్మయం వ్యక్తం చేసారు. వరి పంటతో పాటు అపరాల పంటలైన పెసర మినుము పంటలు కూడా పూర్తిగా దిబ్బతిన్నట్లేనని, పెట్టిన పెట్టుబడులు రాక చేసిన అప్పులు తీర్చలేక మండల రైతాంగం తీవ్రంగా సతమత మవుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేసారు. రైతులు గోడు విన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ళ రైతులను ఓదార్చుతు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులందరికి న్యాయం జరిగేలా చూస్తానని కోళ్ళ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో ఆమె వెంట మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మాజీ ఎంపీటీసీలు నిరుజోగి ఈశ్వరమ్మ,వేచలపు జగ్గిబాబు నాయకులు నిరుజోగి అమ్మతల్లి నాయుడు,నాగిరెడ్డి ముత్యాలనాయుడు మండల పార్టీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు పోతల వెంకటరమణ, కొట్యాడ రమణమూర్తి,బోజంకి మహేష్, నిరుజోగి బంగారునాయుడు,వేచలపు రామకృష్ణ, కోన సత్యం, గొర్రుపోటు రాము,డెక్క దేముడునాయుడు,నిరుజోగి దాలినాయుడు మాస్టర్, రంభ శంకరరావు మాస్టర్, గోకేడ నాగభూషణం, కొప్పల అప్పారావు, ఉగ్గిన ఈశ్వరరావు, కొటాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి అరుణ

విశాలాంధ్ర-గజపతినగరం: తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను బుధవారం గజపతినగరం మాజీ మంత్రి జనసేన నాయకురాలు పడాల అరుణ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్ లింగాలవలస గ్రామంలో పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వలన రైతులు అధికంగా నష్టపోయారని కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ అధికారులను ఫీల్డ్ లో సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మరియు గజపతినగరం నియోజకవర్గంలో గల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథరావు దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు అప్పారావు జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ లారీ డీ : ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలోని జాతీయ రహదారి పెదమానాపురం వద్ద సమీపంలో విశాఖపట్నం నుంచి ఒరిస్సా వైపు వెళ్తున్న లారీ పార్వతీపురం నుంచి ఎదురుగా వ్యానును ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని రహదారిపై ట్రాఫిక్ క్లియర్ చేశారు . స్థానిక పోలీస్ లు డ్రైవర్ శివాజిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తుఫాను వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి : గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తుఫాను వర్షాలు కారణంగా పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని రేవళ్లపాలెంలో దెబ్బతిన్న వరి పంటను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు అప్పులు చేసి పంటను పండిస్తే తుఫాను వర్షాలు కారణంగా కోత కోసిన వరి పంట దూరమైందని వాపోయారు. తెగులు సోకి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతే ఇప్పటివరకు వరకు ప్రభుత్వం ఆదుకోలేదని, ఇప్పుడు తుఫాను రూపంలో మరోసారి పంట నష్టం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు..వాస్తవానికి చాలా వ్యత్యాసం ఉందని ఆరోపించారు. నీట మునిగిన పంటలను కాపాడుకోవటానికి రైతులు ఎన్నో పాట్లు పడుతున్నా అధికారులు, వ్యవసాయ సిబ్బంది వారివైపు కనీసం చూడటం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణమే నష్టపరిహారం అందించాలని సూచించారు. గొంప క్రిష్ణ వెంట ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, మంగరాజు తదితరులు ఉన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విద్వాన్ డిగ్రీ కాలేజ్ కరెస్పాండెంట్ శ్రీకాంత్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో గల విద్వాన్ డిగ్రీ కళాశాలలో రేపు అనగా ఈనెల 8న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 13 కంపెనీలు పాల్గొంటాయాని సుమారు 1200 మంది నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎంపిక కాబడిన యువతి యువకులకు విశాఖపట్నం, విజయనగరం, తుని, కడప, తిరుపతి విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లో గల కంపెనీల్లో నియమించడం జరుగుతుందని తెలిపారు. కావున 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ బి ఫార్మ, బిటెక్, ఉత్తీర్ణులై 18 నుంచి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ,యువకులు పెద్ద సంఖ్యలో ఈ మెగా జాబ్‌మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అన్నదాతకు ఆర్తనాధాలే మిగిలాయి

ఏపీ రైతు సంఘం విజయనగరం జిల్లాప్రధాన కార్యదర్శి దేగల

విశాలాంధ్ర-వెంటాడ: అన్నదాతకు అడుగడుగునా ఆర్తనాధాలే మిగులుతున్నాయి తప్ప ప్రభుత్వం గానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ కనీసం రైతన్నల స్థితిగతులను పట్టించుకున్న నాధుల్లే కరువయ్యారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన తుఫాను ప్రభావం కారణంగా అధిక శాతం వరి పత్తి పంటలకు అపార నష్టం జరిగిందని అప్పలరాజు అన్నారు .మండలంలో పలు గ్రామాల్లో మిచౌంగ్ తుఫాను వలన కలిగిన పంట నష్టాలను పరిశీలన చేయడం జరిగిందని తూపాను ప్రభావంతో పంటల పోయి రైతుల గగ్గోలు పెడుతున్నారని వారికి భరోసా కల్పించాల్సిన అధికారులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులను ఓదార్చే వారే కరువయ్యారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అధికారుల గ్రామాల్లో పర్యటించి పంటలు వేసి నష్టపోయిన రైతులకు వరి పండించే రైతులకు ఎకరాకు నలబైవేలు, పత్తి పంట రైతులకు ఎకరాకు 75000, ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగుల అప్పలరాజు కోరారు. అలాగే కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన ధాన్యాన్ని దాన్యాం రంగు మారిన ఏవిదంగా ఉన్న ప్రభుత్వం రైతులు నుంచి కొనెవిందంగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. మండలంలో ఆంధ్ర రిజర్వాయర్ ఉన్నప్పటికీ శివారు గ్రామాలకు సాగును అందని దుస్థితి నెలకొందని కాలువలు పూర్తి చేయాలని కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని అన్నారు. గుర్ల గేద్ద రిజర్వాయర్ సుమారుగా 20 ఏళ్లుగా నిర్మాణం దశలో ఉందని గతంలో నిర్మించిన కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని కాలువల కొరకు మంజూరు చేసిన నిధులు బూడిదలు పోసిన పన్నీరుల మిగిలాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్వం అప్పారావు, రైతులు మూకల అప్పలనాయుడు, రెడ్డి అప్పలనాయుడు, కూనిరెడ్డి అరకయ్య, అరసాడ సింహాచలం, కూనిబిల్లి మహేశ్వర రావు, ఆదిరెడ్డి దేవుడు, ఆదిరెడ్డి సత్యం, ఆదిరెడ్డి రాము, కర్రిగౌరితో పాటు పలు రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-గంట్యాడ: రంగు మారిన ధాన్యం మొలకెత్తిన ధాన్యం ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. అలాగే సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రైతులంతా పాల్గొనాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు కోరారు. వివరాల్లోకి వెళితే... మిచాంగ్ తుఫాన్ కారణంగా గంట్యాడ మండలం నరవ గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు మరియు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శ్రమపడి ఆరుగాలం వ్యయ ప్రయాసలకు ఓర్చి పండించిన వరి పంట తుఫాన్ కారణంగా ధాన్యం రంగు మారాయని మొలకలు రావడంతో రైతులు లబోదిబోమని ఏడుస్తున్నారని వరి పంటకు ఎకరాకు 40వేలు నష్టపరిహారం ఇవ్వాలని, వాణిజ్య పంటలకు 75వేలు ఉద్యానవన పంటలకు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రైతులు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని పంట నష్టం అధికారులు గుర్తించి ప్రభుత్వానికి తెలియజేయాలని కార్డులు లేని కౌలు రైతులకు, కార్డులు ఉన్న కవుల రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలని వీరు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సోమవారం జరుగుతున్న ధర్నాలో రైతులందరూ పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని వీరు కోరారు. కార్యక్రమంలో ఏపీ వ్య.కా.స మండల ప్రధాన కార్యదర్శి కాళ్ల కృష్ణ రైతులు ఎర్రిబోతు అచ్చమనాయుడు కాళ్ల రాధా తదితరులు పాల్గొన్నారు.

వరదలో కొట్టుకుపోయిన మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్.టి కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం: అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం భీంపోలు సమీపంలోని ఉవ్వా గెడ్డలో కొట్టుకుపోయిన ముగ్గురు సీతపాడు గ్రామంలోని గిరిజనులు మిరియాల కమల, గెమ్మెల లక్ష్మి, కుమార్ కుటుంబాలను ఎస్.టి కమిషన్ చైర్మన్ డా.డి.వి. జి. శంకర రావు గురువారం పరామర్శించారు. ఈ సంఘటన చాలా బాధాకరమని, వరదల సమయంలో ఎవరు ఇలాంటి గెడ్డలను దాటే సాహసాలు చేయవద్దని అది చాలా ప్రమాదకరమని అక్కడ ప్రజలను హెచ్చరించారు. నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

తడిచిన వరిచేళ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని తామరఖండి, గెడ్డలుప్పి గ్రామాల్లో తుపాన్ వల్ల తడిచిన వరిచేళ్లను గురువారం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, టీడీపీనాయకులు గురువారం సందర్శించారు. ఇటీవల తుఫాన్ వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని అధికారులు అంచనావేసి వారిని ఆదుకోవాలని కోరారు. తడిచిన దాన్యాన్ని తేమతో సంబందం లేకుండా కొనాలని డిమాండ్ చేశారు. నీటమునిగిన పంటలకు తగు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు రైతులు వెంకట నాయుడు, శివున్నాయుడు, శ్రీరాములు, శంకరరావు, శంకరరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

యదావిధిగా నేడు అంగన్వాడీ కేంద్రాలు నడుస్తాయి

ఐసీడీఎస్ పీడీ

విశాలాంధ్ర-పార్వతీపురం: ఐసీడీఎస్ కేంద్రాల కార్యకర్తలు, సహాయకులు నేటి నుంచి నిర్వహించాల్సిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈనెల 11న చర్చలకు రాష్ట్ర ప్రభుత్వం పిలిచినందున అంతవరకు చూసి అప్పుడు కార్యాచరణ ప్రకటన చేస్తామని చెప్పారు.ఇదిలా ఉండగా శుక్రవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు యదావిధిగా నడుస్తాయని, వారిచ్చిన సమ్మె నోటీసు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారని ఐసీడీఎస్ పీడీ ఎం ఎన్ రాణి తెలిపారు.

ఆడుదాం ఆంధ్రాకు యువత రిజిస్ట్రేషన్ చేయించుకొండి

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 15నుండి ఫిబ్రవరి 3వరకు 50రోజులపాటు పండుగ వాతావరణంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా-ఇదిఅందరిఆట కార్యక్రమానికి 35గ్రామ పంచాయతీ లలోగల యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల నాయకులు,అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి లోగో ను ఎంపిడిఓ కార్యాలయం ఎదుట వారంతా కలిసి చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా 15ఏళ్లు నిండిన యువతీ యువకులంటా గ్రామ/వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ను నేటి నుంచి డిసెంబర్ 13వరకు లోగా చేసుకోవాలని తెలిపారు. క్రీడలద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోని యువతలోఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, వారిలో ప్రతిభను వెలికి తీయడం, కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లకు హెపిటైటిస్-బి, సి పరీక్షలు



విశాలాంధ్ర-బెలగాం: జిల్లా ఆసుపత్రి, ఎ.ఆర్.టి కేంద్రంలో గురువారం ట్రాన్స్ జెండర్లకు హెపిటైటిస్-బి, సి పరీక్షలు నిర్వహించి అనంతరం హెపిటైటిస్-బి వ్యాక్సిన్ అందించడం జరిగిందని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి. బాలాజీ తెలిపారు. అనంతరం వారికి హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలు నిర్వహించామని, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో బాగంగా ట్రాన్స్ జెండర్లకు ఉచితంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ట్రాన్స్ జెండర్లు హెచ్ఐవి/ఎయిడ్స్ లాంటి వ్యాధులకు గురికాకుండా ఉండే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్.టి కేంద్రం, కౌన్సిలర్ జి. శారద, ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్, వైడిఓ నెట్వర్క్ స్వచ్చంద సంస్థ, ఎ.ఆర్.టి సెంటర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సోనీ లాల్ పాల్గొన్నారు.

చినమేరంగి పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీ చేపట్టిన ఎస్పీ పాటిల్

విశాలాంధ్ర-కురుపాం: చినమేరంగి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం చేపట్టారు. ఈసందర్భంగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. . అనంతరం పోలీస్ స్టేషన్ లోని ఎస్ హెచ్ ఓ, రైటర్, కంప్యూటర్, సిబ్బంది గదులను మరియు కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు, సీజ్ చేసిన వాహనాలను, స్టేషన్ చుట్టుపక్కల పరిసరప్రాంతాలను పరిశీలించినారు. పెండింగ్ లో ఉన్న కేసులను మరియు క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, , రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు . కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసారు. ప్రియారిటీ కేసులు గుర్తించి స్పీడ్ ట్రయల్ ద్వారా నిందితులకు శిక్ష పడేలగ చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లాక్ స్పాట్ లలో స్టాపర్ లను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి వాహనతనిఖీలు నిర్వహించాలని మరియు నాటు సారా తయారీ, అక్రమ రవాణా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్) ఎక్కువగా నమోదుచేయాలని, రానున్న ఎలక్షన్ దృష్ట్యా గ్రామాలను సందర్శించి ముందస్తు సమాచారం సేకరించాలని ,సమస్యాత్మక గ్రామాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. అనంతరం, పోలీసు సిబ్బంది తో జిల్లా ఎస్పీ గారు మమేకమై, వారి యొక్క గ్రీవేన్సు అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ ఎస్.ఎమ్డి. అజీజ్, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , చినమేరంగి ఎస్ఐ కళాధర్ , సి సి సంతోష్ కుమార్ గార్లు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన రైతులకు పంట నష్టాన్ని చెల్లించాలి



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మండలంలోని పెదమరికి పంచాయతీ శివన్న దొరవలస, కొత్త ఊరు గ్రామంలో చాలామంది గిరిజన రైతులు వర్షాలు లేక వ్యవసాయం చేసిన వరి పంట నష్టపోవడంతో గిరిజనులు కంటతడి పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న గిరిజన రైతులను అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం(అయ్యర్ల) జిల్లా కార్యదర్శి పి.సంఘం గురువారం వారి పంటపొలాలను సందర్శించి, ఆవేదన వ్యక్తపరిచారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంట కోల్పోయిన రైతులకు, పంటకు అంచనా వేసి సకాలంలో పంటకు నష్ట పరిహారం చెల్లించి,కరువు మండలంగా ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో పిడిక నరేంద్ర, మెల్లిక కిషోర్, కద్రక ప్రమీల, ఊ ర్ల విజయ్, పీడిక గంగమ్మ సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం:పేదలకు సహాయం చేయడం తనకు ఎంతో తృప్తినిస్తుందని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈరోజు తనకు ఒక ప్రత్యేకమైన రోజని, ఈ సందర్భంగా పార్వతీపురం మునిసిపల్ కొత్తవలస శివారులో గల నిరాశ్రయు లకు గురువారం దుప్పట్లు, గొడుగులు పంపిణీ చేశారు. తుఫాన్, వర్షాలు, ప్రకృతి విపత్తుల కారణంగా నిరాశ్రయులు, అభాగ్యులు జీవనం సాగించడం కొంత కష్టతరంగా ఉంటుందని, ఇటువంటి వారికి చేసిన ఏ చిన్న సాయమైన కొంతలో కొంత ఆదుకుంటుందని, పేదలకు, అభాగ్యులకు సాయం చేయడం ఆనవాయితీ అని, వారికి సేవ చేయడంలో సంతృప్తి ఉంటుందని డాక్టర్ జగన్మోహనరావు అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఉం టుందన్నారు. అదేవిదంగా అక్కడి పిల్లలకు, గర్భిణీలకు ఆరోగ్య పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.

నాటుసారా రవాణాపై దాడులు

1000సారా ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం, ఒకరు అరెస్టు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఎల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో ఒడిషా రాష్ట్రం నుండి అక్రమంగా నాటు సారా రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు పార్వతీపురం మండలం ములగ గ్రామ జంక్షన్ వద్ద తనిఖీ నిర్వహించగా పార్వతీపురం మండలం బిళ్లగుడ్డివలస గ్రామానికి చెందిన కొండగొర్రి నగేష్ అలియాస్ తౌడు అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకొని 1000 నాటుసారా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అతనిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎల్. ఉపేంద్ర, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ పోలీసుల అదుపులో చైన్ స్నాచర్...

తొమ్మిదిన్నర తులాల బంగారం స్వాధీనం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణంలో ఐదు చైన్ స్నాచింగ్ లలో వ్యక్తిని అదుపులోకి తీసుకుని తొమ్మిదిన్నర తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సిఐ ఎస్ఎన్ క్రిష్టారావు తెలిపారు. గురువారం పట్టణ పోలీసు స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుంచి పార్వతీపురం జిల్లా కేంద్రంలో జరిగిన ఐదు చైన్ స్నాచింగ్ కేసులకు సంబంధించి దోపిడీకి పాల్పడిన వ్యక్తిని పార్వతీపురం పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, పార్వతీపురం కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో వేకువజామున వాకింగ్ చేస్తున్న ఆడవాళ్లను టార్గెట్ చేస్తూ పార్వతీపురం పట్టణంలో గల చాకలి వీధికి చెందిన బుక్కురు లక్ష్మణరావు అనే వ్యక్తి చైన్ స్నాచింగ్ లకు పాల్పడినట్లు తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని అతని వద్దనుండి తొమ్మిదిన్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దోపిడీకి పాల్పడిన బుక్కురు లక్ష్మణరావు ప్రేమ వివాహం అనంతరం అనేక చెడు వ్యసనాలకు అలవాటు పడి దోపిడీలకు పాల్పడినట్లు తెలిపారు. సిసి కెమెరాలలో నమోదైన రికార్డు ద్వారా దోపిడీ సమయంలో ఉపయోగించిన దుస్తుల ఆధారంగా దుండగుడిని గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కేసు ఛేదించిన సిసిఎస్ సిఐ సుధాకర్, టౌన్ హెచ్.సి రాజశేఖర్, హెచ్.సి నారాయణ, గోపాల్, కానిస్టేబుల్ బి. ఉదయభాస్కర్ ల బృందాన్ని ఈ సందర్భంగా పోలీసు అధికారులు అభినందించారు.

9 లోగా అర్హులు ఓటర్లుగా నమోదుకండి

భీశెట్టి బాబ్జి



విశాలాంధ్ర-సాలూరు టౌన్ : ప్రతి ఒక్క విద్యార్థి ఓటర్ నమోదు చేసుకోవాలి అని బీశెట్టి బాబ్జి సూచించారు. గురువారం సాలూరు పట్టణం సత్య సాయి డిగ్రీ కాలేజ్ లో ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పిలుపుమేరకు అర్హులైన విద్యార్థులు వెంటనే డిసెంబర్ 9 వ తేదీలోగా ఓటరుగా నమోదు కావాలని ఓట్ ఇండియా సేవ్ డెమొక్రసి రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి విద్యార్థుల ను కోరారు. సాలూరు సత్య సాయి డిగ్రీ కాలేజీ విద్యార్థుల తో ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యార్థుల పాత్ర, ఓటు హక్కు అనే అంశంపై అర్హులైన విద్యార్థులు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థలో జరిగే పొరపాట్లను ప్రశ్నించే హక్కు కోల్పోతారని తెలియజేశారు.మీ ఐదు నిముషాల బద్ధకం ఐదేళ్ల పాటు దేశ,రాష్ట్ర భవిష్యత్తు ని పాడుచేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు తో మంచి రాజకీయాలు తీసుకు రావాలని విద్యార్థులకి హితవుపలికారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన వివరాలు తెలియచేసే కరపత్రాలు విడుదల చేయడం జరిగింది అన్నారు. సమావేశంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుర్జా భాస్కరరావు, జూనియర్‌కాలేజీ ప్రిన్సిపాల్ చిప్పాడ ప్రసాదరావు,ఓట్ ఇండియా సేవ్ డెమొక్రసి ప్రతినిధులు ఇప్పలవలస గోపాలరావు, పసుమర్తి నరేష్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

60 బస్తాల అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సీతంపేట: మండలం చినరామ గ్రామ జంక్షన్ వద్ద బుధవారం రాత్రి పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు దోనబాయి నుండి మ్యాక్సీ పిక్ అప్ వాహనం ద్వారా అక్రమంగా తరలిస్తున్న 60 బస్తాలు పిడిఎఫ్ బియ్యం 2269 కేజీలను ను గంటా శంకర్రావు(20) హడ్డు బంగి వాహనం తో దొనుబయి నుండి సీతంపేట వైపు తరలిస్తుండా పట్టుకొని కేసు నమోదు చేయటం జరిగిందని సీతంపేట ఎం జగదీష్ నాయుడు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని సీతంపేట ఐటిడిఏ సమీపంలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ లో ఉంచడం జరిగిందని తెలిపారు.

వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

అధికారులు త్వరితగతిన పంట నష్టం అంచనాలు వేయాలి

- మండల స్థాయి అధికారులుతో ఎమ్మెల్యే కడుబండి సమీక్ష

విశాలాంధ్ర- శృంగవరపు కోట: తుఫాను వర్షాలు కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంటనష్టంపై ఐదు మండలాలకు చెందిన మండల స్థాయి అధికారులుతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ప్రతి మండలంలో వేగంగా వ్యవసాయ సిబ్బంధితో సర్వే జరిపించి పంటల నష్టం అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులును ఆదేశించారు. ఈ క్రాప్ నమోదు జరిగి సరైన సమయంలో వర్షాలు లేక నష్టపోయిన రైతులను కూడా గుర్తించాలన్నారు. ప్రతి రైతుకి తగు సహాయం జరిగేలా చూడాలని సూచించారు. వరి పంట కోతల సమయంలో మిచాంగ్ తుఫాను రావడంతో రైతులకు నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక పంటలు నష్టపోయిన ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా ఆదుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ తదితర శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన పంటల సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులతో కూడిన జాబితా సిద్ధం చేసి నివేదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, రాష్ట్ర ఫోక్ & కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, జెడ్పిటీసీలు గొర్లె సరయు, తూర్పాటి వరలక్ష్మి, ఎంపీపీలు గేదెల శ్రీనివాస్, దొగ్గ సత్యవంతుడు, నీలంశెట్టి గోపమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం, మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంలో 90 నిమిషాల్లో 10వేల అడుగుల ఛాలెంజ్ వాకింగ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలులో భాగంగా "90 నిమిషాల్లో 10,000 అడుగుల ఛాలెంజ్ వాకింగ్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ సవాళ్లను పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకుల నుంచి సానుకూల స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి వెంకటపద్మ హాస్పిటల్స్ చిన్నపిల్లల డాక్టర్ ఎమ్. వెంకటేశ్వరరావు, ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దినచర్యలో నడక యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ఎందుకంటే ఇది వారి విద్యా ప్రయాణంలో శారీరక మరియు మానసిక శ్రేయస్సును పెంపొందించే సమగ్ర విధానం అని, అలాగే వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని విలువైన చిట్కాలను కూడా విద్యార్థులతో పంచుకున్నారు. గాయత్రి విద్యా పరిషత్ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల దినచర్యలో వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను , అలాగే వ్యాయామం విద్యావిషయక విజయంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును సృష్టించేందుకు సుస్థిర అభివృద్ధి ఒక నిబద్ధత అని సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు పునరుద్ఘాటించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు, నైతిక బాధ్యత కూడా అని, నడక సహజమైన ఒత్తిడి నివారిణి అని, ఇది సానుకూల మనస్తత్వాన్ని సృష్టించడంలో మరియు విద్యాపరమైన ఒత్తిడిని నివారించడంలో సహాయపడుతుందని, అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి కళాశాల ద్వారా ఇది అద్భుతమైన చొరవ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

కొత్తూరు, తిమిడి, వసి గ్రామాల్లో నీట మునిగిన పంటను పరిశీలించిన సిపిఎం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్.కోట మండలంలోని కొత్తూరు, తిమిడి, వసి గ్రామాల్లో తుఫాను వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలను సీపీఎం పార్టీ శృంగవరపుకోట డివిజన్ కమిటీ సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు, శృంగవరపుకోట మండల కార్యదర్శి మద్దిల రమణ, సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు పీవీరమణ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ అని ప్రకటన చేయడంతోనే సరిపెట్టుకోకుండా నష్టపోయిన రైతులందరినీ ఆదుకుని ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆ పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరంతా పేద రైతులని.. ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి వరిసాగు చేపట్టారని గుర్తు చేశారు. ఈ రైతన్నలకు ప్రభుత్వం పంట రుణాలు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆసరించి అప్పులు పాలై పోతున్నారని, ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ రైతులతో పాటు కౌలుకు చేసుకున్న, శిస్తుకు చేసుకున్న, భాగానికి చేసుకున్న రైతులను కూడా గుర్తించి వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఎటువంటి నిబంధనలు పెట్టకుండా సాగుచేసిన ప్రతి రైతుకి పంట నష్ట పరిహారం చెల్లించాలని, వారి దగ్గర ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. ఈ మూడు రోజులు కురిసిన తుఫాన్ కారణంగా రైతులు తమ పంటను పొలాల్లోనే బడిపిలు పెట్టుకున్నారు ఆ బడిపేలల్ని కూడా పూర్తిగా నీటమునిగాయి నీతి మునగడమే కాదు ఆ ధాన్యం మొలకలు కూడా ఎత్తయి ఆ దాన్ని ఏ విధంగా కూడారైతులకుఉపయోగకరంగా లేవు రైతన్నలందరూ కూడా పేద రైతులు వీరు ఎకరాకి 30 వేల రూపాయల సుమారు ఖర్చు పెట్టారు. పంట రైతు చేతికి వచ్చే సమయానికి తుఫాను రూపంలో ప్రకృతి విలయతాండవం చేసింది * ఎకరాకి 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి, అవరాలు కూడా చల్లారని అవి కూడా నీటమునిగాయి వాటికి కూడా పరిహారం ఇస్తూ విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్నారు. అలాగే రైతన్నలందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. రైతులందరినీ ఆదుకోవాలిలేకుంటే సిపిఎం పార్టీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రైతన్నలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆవాల రాంబాబు, గంగిరెడ్ల గోవింద, చుక్కా సత్యనారాయణ, నేలివాడ రాము, వాడబోయిన అప్పారావు, వేచలపు దేవుడు, వశి పైడిరాజు, బత్తిన రమణ, వశి రాములమ్మ, వశి రమణ, వశి సన్యాసి, వశి సింహాద్రి, ఎర్ర మహేషేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతుకు ఎకరాకు 30వేలు ఇవ్వాలి

ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దాడ మధు

విజయనగరం టౌన్ : తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరుతూ గురువారం కలెక్టర్ నాగలక్ష్మి కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం బీసీ సంక్షేమ నాయకులతో కలిసి పంటలు దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్లి రైతులను ఓదార్చడం జరిగిందన్నారు. గత మూడు రోజులుగా నీటిలో వరిచేలు కుప్పలు ఉండిపోవడం అవన్నీ మొలకలుగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రైతులంతా ఇటీవల కురిసిన వర్షాలకు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి వీరుని ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అధ్యక్షులు త్రాటాజ్ కృష్ణ , రైతు సంఘం నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పొంచివున్న ప్రమాదం

వర్షాలకు పెచ్చులూడిన రక్షిత మంచినీటి పథకం

నిర్మించి 40ఏళ్ళు దాటడంతో కోల్పోయిన పట్టు

ఆందోళనలో నీలకంఠరాజపురం గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకు వల్ల ప్రమాదం పొంచివుంది. మిచౌంగ్ తుఫాన్ పుణ్యమా అని మూడురోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు ఈ రక్షిత పథకం స్తంబాలు పట్టుకోల్పోయి పెచ్చులూడిపోతున్నాయి. ఈ పథకం నిర్మించి దాదాపుగా 40ఏళ్ళు దాటిపోవడంతో రాను రాను సిదిలావస్థకు చేరుకుంటోంది. వర్షాలకు స్తంబాలు పెచ్చులు ఊడిపోతుండడంతో ఏదోరోజూ ఒక్కసారిగా కూలిపోయి పెద్ద ప్రమాదమే సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షిత మంచినీటి పథకానికి మరమ్మత్తులు చేపట్టాడమో లేదా కొత్త పథకం మంజూరు చేయడమో చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తల్లీ తండ్రీ లేని అనాధ మహిళకు ఆదర్శ వివాహం జరిపించి, కొత్త జీవితాన్ని ఇచ్చింది జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ. గురువారం ఉదయం జరిగిన ఈ వివాహానికి ఆ శాఖ అధికారులే పెళ్లి పెద్దలయ్యారు. సీతారాముల సాక్షిగా... మూడు ముళ్లు వేయించి, ఏడడుగులు నడిపించి, వధూవరులపై అక్షతలు వేసి, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు. జిల్లాలోని స్వధార్ హోంలో ఆశ్రయం పొందుతున్నపెదనాపు మంగమ్మకు, గొట్లాం గ్రామానికి చెందిన కింతల గణేష్‌తో ఆదర్శ వివాహం జరిపించారు. పాల వ్యాపారం చేసుకొనే గణేష్ ఈ వివాహానికి స్వచ్ఛందంగా ముందుకు రావడంతో, మహిళా శిశు సంక్షేమశాఖ సిబ్బంది ఇరువురితో మాట్లాడి ఒప్పంచారు. స్థానిక ఎంఆర్ కళాశాల సమీపంలోని సీతారాముల కోవెలలో గురువారం ఉదయం ఇద్దరికీ పెళ్లి జరిపించి ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ శైలజ, స్వధార్ హోమ్ సూపరింటిండెంట్ కమల, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో బాబుష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటీ



విశాలాంధ్ర-పార్వతీపురం: పట్టణంలోని బైపాస్ రోడ్డులో బాబుష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర, నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేశ్, బడే గౌరు నాయుడు బోనుచంటి, చంద్రమౌళి, పోలనత్యనారాయణ, బార్నాల సీతారాం, కె.నారాయణరావు, జి.చంద్ర మౌళి, కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, డాక్టర్ భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం రూరల్: పలు గ్రామాల్లో గురువారం బాబుష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర సూచనలు సలహాలమేరకు ముమ్మరంగా చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. బోను దేవీ చంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేశ్, బడే గౌరునాయుడు బోనుచంటి, చంద్రమౌళి, పోలసత్యనారాయణ, బార్నాల సీతారాం, కె.నారాయణరావు, జి.చంద్ర మౌళి, కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, డాక్టర్ భాను ప్రసాద్, తేలు శేఖర్, తిరుపతిరావు, బోమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, బుడితి శ్రీరాములు, సబ్బాన శ్రీను, బొత్స వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు విచారణ పక్కాగా జరగాలి

ఎన్నికల పరిశీలకులు శ్యామలరావు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఓటరు విచారణ పక్కాగా జరగాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎన్నికల రోల్ అబ్జర్వర్ ఓటరు నమోదు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఫారం 6, 7, 8 ఏవిధంగా విచారణ చేశారో ఆయా ఫారాలను జిల్లాలో నాలుగు శాసనసభ నియోజకవర్గాలలో వివిధ బూత్ స్థాయి అధికారుల వద్ద స్వయంగా పరిశీలించారు. ఒక్కో బూత్ స్థాయిలో ఏ సంఖ్యలో దరఖాస్తులు అందాయో పరిశీలించారు. ఓటరు ఫారాల విచారణ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను ఆయా వ్యక్తులు సమర్పించారా లేదా సూ మోటోగా సమర్పించారా వంటి విషయాలను ఆరా తీశారు. ఒకే ఇంటి నంబరుతో ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉండటం, ఒకసారే గుంప గుత్తుగా దరఖాస్తులు సమర్పించడం వంటి అంశాలను పరిశీలిం చారు. ప్రత్యేక ఓటరు నమోదు రోజుల నిర్వహణ, అందిన దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన ఓటర్లను తొలగించే ప్రక్రియను విచారించారు. ఒకే ఫోటోతో ఎక్కువ ఓట్లు ఉండటం, ఒకే ఓటు రెండు సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు నమోదు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పక్కాగా విచారణ జరగాలని, ఎండార్సుమెంటు నివేదిక సరిపోవాలని ఆయన ఆదేశించారు. విచారణకు సంబంధించిన పత్రాలు నిర్దుష్టంగా ఉండాలని, చేర్పులు మార్పులు జరిగితే వాటి వివరాలు స్పష్టంగా ఉండాలని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఒకే ఫోటో పలుమార్లు ఉంటే వాటిని గమనించి ప్రామాణిక పద్ధతిలో సరిచేయాలని ఆయన చెప్పారు. ప్రతి బూత్ లో బూత్ స్థాయి ఏజెంట్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికా రులకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చాయా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. మృతి చెందిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ పక్కాగా చేపట్టాలని, సంబంధిత పత్రాలు ఉండాలని ఆయన అన్నారు. యువ ఓటర్ల నమోదు వేగవంతం చేయాలని, జిల్లాలో 37873 మంది యువ ఓటర్ల అంచనాలో ఇప్పటికీ 8633 మంది మాత్రమే నమోదు కావడం జరిగిందని పేర్కొన్నారు. జనాభా - ఓటరు నిష్పత్తిలో తేడాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కువ నిష్పత్తిలో ఉంటే కారణాలు విశ్లేషించాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ, సవరణ ప్రక్రియ చక్కగా చేపట్టి తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పన చేయాలని ఆయన అన్నారు. డిసెంబరు 26వ తేదీ వరకు అందిన అభ్యం తరాలు, క్లైమ్ లు పరిష్కరించి తప్పులు లేని తుది ఓటరు జాబితా ప్రకటిం చుటకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 195069 మంది ఓటర్లు, కురుపాం నియోజక వర్గంలో 190831 మంది ఓటర్లు, పార్వతీపురం నియోజకవర్గంలో 185688 మంది ఓటర్లు, సాలూరు నియోజకవర్గంలో 199986 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకటన అనంతరం పాలకొండలో 3373 మంది ఓటర్లు, కురుపాంలో 2622 మంది ఓటర్లు, పార్వతీపురంలో 2978 మంది ఓటర్లు, సాలూరులో 2899 మంది ఓటర్లను చేర్చడం జరిగిందని వివరించారు. అందిన ప్రతి పిర్యాధును విచారించడం జరుగుతోందని ఆయన అన్నారు. మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు నమోదు అధికారి విధిగా పరిశీలించాలని ఆదేశించామని ఆయన చెప్పారు. జిల్లాలో ఫారం 6 దరఖాస్తులు 36019 అందగా 27972 జాబితాలో చేర్చడం జరిగిందని, ఫారం 7 దరఖాస్తులు 38582 అందగా 30375 చేర్చడం జరిగిందని, ఫారం 8 దరఖాస్తులు 94574 అందగా 88482 చేర్చడం జరిగిందని, మిగిలినవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా తయారీకి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ బూత్ స్థాయిలో చేర్చిన ఓటర్ల వివరాలు పార్టీలకు అందించడం వలన అపోహలకు తావు ఉండదని సూచించారు. వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఇవిఎం తనిఖీ తదితర ఎన్నికల అంశాలు సజావుగా జరుగుతున్నాయన్నారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి సమాచారం అందిస్తుందని, పిర్యాదులను పరిష్కరిస్తుందని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, ఓటరు నమోదు అధికారులు - సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. లావణ్య., కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవ నాయుడు, తెలుగు దేశంపార్టీ ప్రతినిధి జి. వెంకటనాయుడు, సిపిఎం పార్టీ ప్రతినిధి రెడ్డి వేణు, వైసిపి పార్టీ ప్రతినిధి మరిశర్ల బాపూజీ నాయుడు, సిపిఐ పార్టీ ప్రతినిధి ఇ వి నాయుడు, జనసేన పార్టీ ప్రతినిధి బడే శ్రీనివాసరావు , భారతీయ జనతా పార్టీ ప్రతి నిధి పారిశర్ల అప్పా రావు, ఆమ్ అద్మీ పార్టీ ప్రతినిధి పి. రవి కుమార్, బీఎస్పీ ప్రతినిధి టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు తరలివచ్చిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖి నదికి ప్రక్కనే ఉన్న శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారు జామున నుండి సాయత్రంవరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు వీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ప్రతీ గురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు వారం వారం భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో అర్చకులు బ్యాచులవారీగా పూజలు చేస్తున్నారు. స్వామి వారిని పూలతో అలంకరించి పూజల చేయడంతో పాటు అనూహ్య స్పందనతో పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో పూజలను చేస్తున్నారు. కార్తీకమాసం కావడంతో భక్తులతాకిడి, అయ్యప్ప, శివస్వాముల తాకిడి ఎక్కువగా పెరిగిందని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.

మానవత్వం ఉన్న మహా నాయకుడు సీఎం జగనన్న

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

రమణమ్మ కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ4.50లక్షల చెక్



విశాలాంధ్ర-శృంగవరపుకోట: మానవత్వం ఉన్న మహా నాయకుడు సీఎం జగనన్న అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని వైసీపీ కార్యాలయంలో మండలంలోని వెంకటరమణపేట గ్రామానికి చెందిన గుదే రమణమ్మ బ్లడ్ఇన్ఫెక్షన్ వ్యాధితో భాదపడుతోంది. ఆ కుంటుంబానికి ముఖ్యమంత్రి సహయనిది నుండి 4,50,000 చెక్‌ను శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పేదలు, అర్హులకు పార్టీలకతీతంగా ఆర్థిక సహాయం అందుతోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వానికి.. మన ప్రభుత్వానికి అదే తేడా అని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని, వర్షాలకు ఏ ఒక్క కుటుంబం పస్తులు ఉండకుండా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం భోజనాలను సమకూర్చి నగదు సాయం వెంటనే చేసిందని, ఇది మనసున్న ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడుబండి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, వెంకటరమణపేట సర్పంచ్ మంచిన కోటి, ఎంపీటీసీ రాపర్తి రామచంద్రరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల రాష్ట్ర సమ్మె తాత్కాలిక వాయిదా

విశాలాంధ్ర-గజపతినగరం: అంగన్వాడీల రాష్ట్ర సమ్మె తాత్కాలికంగా వాయిదా పడినట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి లక్ష్మి అధ్యక్షులు బి పైడ్రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనసూయలు గురువారం విలేకరులకు తెలిపారు తుఫాన్ ప్రభావంతో ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలిపారు ఈనెల 11వ తేదీన మంత్రితో చర్చలు సానుకూలంగా ఫలితాలు రాకపోతే 12వ తేదీ తరువాత సమ్మె ఉంటుందన్నారు.

8 నుంచి 22వరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-వేపాడ: మండలంలో ఈనెల 8వ తేదీనుంచి 22వ తేదీ వరకు కేంద్రప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించడం కోసం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పట్నాయక్ తెలిపారు. ఈ యాత్రలో భాగంగా ఒక వాహనంపై డిజిటల్ స్క్రీన్ అమర్చి ప్రతి గ్రామంలో కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈమేరకు ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ, జడ్పీటీసీల ఆధ్వర్యంలో వేపాడలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 10గంటలకు ఆదాయ వనరుల సేకరణపై పంచాయతీ కార్యదర్శులందరికి ఎంపీడీఓ సమావేశం మందిరంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులంతా విధిగా పాల్గొనాలని ఎంపీడీఓ పట్నాయక్ కోరారు.

లక్ష్మిపరంలో కుటుంబ వైద్యశిభిరం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని లక్ష్మిపురం సచివాలయంలో గురువారం పెదంకలం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాధాకాంత్, 104సిబ్బంది, వైద్య సిబ్బంది కలసి కుటుంబ వైద్య శిబిరాన్ని నిర్వహించి, రోగులకు తనిఖీలు చేపట్టారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైద్యసిబ్బంది, 104 సిబ్బంది ,సచివాలయం సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ డివిజన్లల్లో ఏపీకి జగన్ ఎందుకు కావాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు గురువారం వివిధ డివిజన్లలో జరిగాయి. 35, 40 డివిజన్లో జరిగిన కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు. సచివాలయాలలో లబ్ధిదారుల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం వైసిపి పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా బంగారు నాయుడు, కార్పొరేటర్లు ధనలక్ష్మి,చండక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజల చెంతకే అందిస్తూ సుపరిపాలనకు నాంది పలికారన్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించినట్లయితే మరింత మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉందని అన్నారు.

వెంకటరమణపేట జెడ్పీ హైస్కూల్లో నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్ష

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని వెంకటరమణపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఒలింపియాడ్ పరీక్షను గురువారం నిర్వహించారు. ఈ పరీక్షల వల్ల పిల్లలో సైన్స్ పట్ల అభిరుచి, ఆసక్తిని పెంపొందించవచ్చునని ప్రదానోపాధ్యాయులు కె.లక్ష్మీ తెలిపారు. ఈ పరీక్షను ప్రవేటు పాఠశాలలకు ధీటుగా సైన్స్ ఉపాధ్యాయులు సూదా ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. ఈ పరీక్షకు 6,7,8,9 తరగతుల విద్యార్థులు హాజరయ్యారు.

నేడు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశం

విశాలాంధ్ర-పార్వతీపురం: పంచాయతీరాజ్ చట్టంలో స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులు (సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు) వారిహక్కులను కాలరాస్తున్నవైఎస్సార్సీపీ ప్రభుత్వంపై పోరాటం కోసం నేడు పట్టణంలోని శ్రీవారి సన్నిధి కళ్యాణ మండపంలో(కర్షక మహర్షి హాస్పిటల్) వెనుక సమావేశం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి విజయ్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు హక్కుల పరిరక్షణకు నిర్వహించే ఈ సమావేశానికి పార్టీలకు అతీతంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావలసిందిగా కోరారు.

సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలివ్వండి

కలెక్టర్ నాగలక్ష్మి పిలుపు



విశాలాంధ్ర-విజయనగరం: సైనికుల త్యాగాల ఫలితంగానే దేశంలో మనంతా ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. వారు ఎండనకా, వాననకా ఎన్నో కష్టాలకోర్చి సరిహద్దుల్లో రాత్రీపగలూ పహారా కాస్తూ, మన దేశాన్ని రక్షిస్తున్నారని కొనియాడారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భం గా, సైనికుల సంక్షేమం కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. పతాకనిధి జెండాను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. సైనిక దళాలు చూపించే మొక్కవోని దీక్ష, త్యాగం, దేశభక్తి, సాహసాల పట్ల దేశం ఎల్లప్పుడూ గర్వపడుతోందని పేర్కొన్నారు. మన సైనిక దళాలకు దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. సాహసోపేత వీర జవాన్లకు వందనం సమర్పించి, వారి కుటుంబాలకు కాస్తయినా చేదోడుగా నిలిచేం దుకు డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాలను సేకరించి, సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా విరాళాల సేకరణ ప్రారంభిస్తున్నామని, ఎన్‌సిసి కేడెట్లు తమ వద్దకు వచ్చినప్పుడు, ప్రజలు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి కృష్ణారావు మాట్లాడుతూ, సాయుధ దళాల సంక్షేమ నిధికి దాదాపు నెలరోజులపాటు దేశ వ్యాప్తంగా విరాళాలను సేకరించడం జరుగుతుందని చెప్పారు. తమ వద్దకు వచ్చే ఎన్‌సిసి కేడెట్లకు నగదు రూపంలో విరాళాలు ఇవ్వవచ్చునని, లేదా జిల్లా సైనిక సంక్షేమాధికారి, విజయనగరం పేరుమీద చెక్కులను లేదా స్టేట్‌బ్యాంకు ఖాతా నెంబరు 52065221666, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0020931 లో నేరుగా జమ చేయవచ్చునని సూచించారు. వచ్చిన విరాళాలను సైనికులకు, వారి కుటుంబాలకు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. పతాక నిధికి అందించే విరాళాలకు పన్ను రాయితీ కూడా ఉంటుందని వివరించారు. గరివిడి ఫేకర్ యాజమాన్యం విరాళంగా ఇచ్చిన రూ.11వేల చెక్కును ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.ఎన్.మూర్తి ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎం.కృష్ణారావు, ఎన్‌సిసి బాలికల బెటాలియన్ నుంచి కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఇంకా సబ్. సి.హుస్సేనయ్య తదితరులతోపాటు సైనిక సంక్షేమ సంఘాల నాయకులు, మాజీ సైనికులు, ఎన్‌సిసి కేడెట్లు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

టిడిపి సీనియర్ నాయకులు పడాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ నియోజకవర్గం సీతంపేట క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు పడాల భూదేవి అధ్యక్షతన నాయుకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తుఫాన్ వలన జరిగే నష్టాలు అధికారులు తక్షణమే సర్వే జరిపి బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు. అలాగే ఓటర్ల జాబితా లో చేర్పులు మార్పులు గూర్చి పలు సూచనలు చేశారు.తుఫాన్ ప్రభావంతో పలు గ్రామాల్లో పంట నష్టాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే రోడ్లు, విద్యుత్ కు సంబంధించిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మన్యంలో వర్షాలు కురవడంతో త్రాగునీరు కలుషితమే వ్యాధులు బారిన పడుతున్నారని వ్యాధులు గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు అదేవిధంగాఓటర్ల జాబితాలో అక్రమ ఓటర్లు,డబుల్ ఎంట్రీ, డెత్ లు చూసి బియల్ఓ కి చెప్పి తొలగించాలని తెలియజేశారు. 18 ఏళ్ళు నిండిన ఓటర్లు ను చేర్పించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి సవర కుంపి, మాజీ సర్పంచ్ సవర గంగయ్య, సీనియర్ నాయకులు సవర మంగయ్య, మూటక కూర్మారావు,యువ నాయకులు సవర శిమ్మయ్య, సవర మల్లేష్, సవర బాలరాజు, పువ్వల ఖైలాష్, సవర శరత్, సవర అక్కరాజు,సవర సింహాచలం, నిమ్మక బాలరాజు, ఆరిక మురళీ తదితరులు

విశాలాంధ్ర

శుక్రవారం 8, డిసెంబర్, 2023

వెతలు తీర్చిన వంతెనలు

వందల కోట్లతో నియోజకవర్గంలో పలుచోట్ల వంతెన నిర్మాణపనులు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు నియోజకవర్గంలో వందల కోట్లతో వంతెన నిర్మాణపనులు చురుగ్గా సాగుతున్నాయి.మరికొన్ని ఇప్పటికే పూర్తయి వినియోగం లోకి వచ్చాయి. దీనితో గిరిజన గ్రామాల నుండి మైదాన ప్రాంతాలకు రవాణా మెరుగుపడింది.గతంలో గిరిజన గ్రామాలనుండి మైదానప్రాంతాలకు చేరుకోవాలంటే గతుకుల మయిమైన రహదారులతో పాటు వర్షం వచ్చిందంటే ఎప్పుడు కూలిపోతాయో తెలియని కల్వర్టులు ఉండేవి.వాగులు ఉధృతంగా పారుతున్న కాలంలో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యేవి అటువంటి పరిస్థితుల నుండి నేడు సాఫీగా,సౌకర్యవంతంగా పయనించే పరిస్థితి రావడానికి ఉపముఖ్యమంత్రి రాజన్నదొర కృషి ఎంతగానో ఉందన్నది సుస్పష్టం.వాగులు ప్రవహించే కాజ్‌వేల వద్ద హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం వలనే వంతెనల నిర్మాణం సాధ్యపడి రవాణా సౌకర్యం మెరుగుపడింది. పంచాయతీ రాజ్ శాఖ (ప్రాజెక్ట్స్),రోడ్లు భవనాల శాఖ,గిరిజన సంక్షేమశాఖ ద్వారా వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.పిఆర్ (ప్రాజెక్ట్స్) ద్వారా 50 కోట్ల పైచిలుకు నిధులతో పలుచోట్ల వంతెనల నిర్మాణం జరుగుతున్నది.పాచిపెంట మండలం లో మాతుమూరు శీల రోడ్డులోని తాడారు,కొత్తవలస మీదుగా ప్రయాణానికి అనువుగా 9కోట్ల 80 లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం పూర్తయింది. అదేవిధంగా మాతుమూరు శీలరోడ్డు లోని మరొకచోట 4.85 కోట్లతోను, మోసూరు గ్రామానికి రాకపోకలకు కొనసాగించేందుకు వట్టిగెడ్డ పై 7.60 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినది.పాచిపెంట కుంతాం రోడ్డు నుండి మెట్టగుడ్డి,శేరిగుడ్డి పోవు మార్గంలో తుమ్మిగెడ్డ వద్ద 5.75 కోట్లతో వంతెన నిర్మాణపనులు ప్రారంభం అయ్యాయి. అదే దారిలో మరొకచోట 1.93 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినది. ఆలూరు నుండి గాదిలమడ రహదారిలో 7.45 కోట్లతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.సాలూరు మండలంలో వెలగవలస,ములక్కాయవలస రహదారి లో 8 కోట్లతో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణదశలో ఉన్నది.చినబోరబంద రోడ్ నుండి పారన్నవలస పోవు మార్గములో 1.38 కోట్లతో నిర్మిస్తున్న కాజ్ వే,సాలూరు నుండి సొంపిగాం రహదారి లో 3.87 కోట్లతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఐటిడిఏ ఆధ్వర్యంలో పాచిపెంట మండలం ఈతమానువలస,కొండమోసూరు నుండి దొర్ల ఉద్దది గ్రామాలకు పోవు మార్గం లో కోటి రూపాయలతో కాజ్ వే నిర్మాణ పనులు పూర్తయ్యాయి.సాలూరు మండలం తుండ నుండి బట్టివలస రహదారి లో కోటి రూపాయలో కాజ్ వే నిర్మించారు. నంద నుండి తుండ పోవు మార్గం లో సింబిలి వద్ద నిర్మిస్తున్న కాజ్ వే నిర్మాణం స్లాబ్ దశకు చేరుకుంది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సాలూరు మండలం కందులపదం వద్ద కాజ్ వే స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం 5.50 కోట్లతో నిర్మించారు.సాలూరు పట్టణం లో కాకులతోట వద్ద 9.50 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు 80% పూర్తయ్యాయి.మరికొద్ది రోజుల్లో ఈ వంతెన వినియోగం లోకి రానున్నది.దండిగా నుండి కురుకూటి పోవు రహదారిలో కాజ్ వే స్థానంలో రూ.8 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలవటం జరిగింది.పై విధంగా నియోజకవర్గం లో వంతెనల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయి.కొన్ని పూర్తయి వాటిపై వాహన రాకపోకలు కొనసాగుతున్నాయి.

మాటల కాదు చేతల ప్రభుత్వం

వైకాపా జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు

గిరిజన గ్రామాలకు సురక్షిత రహదారి సౌకర్యం అనేది నియోజకవర్గం లో దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్య, అటువంటి సమస్య నేడు స్థానిక ఎమ్మెల్యే,ఉపముఖ్యమంత్రి అయిన పీడిక రాజన్నదొర కృషి తో పూర్తిగా తీరింది.తెదేపా ప్రభుత్వం మాదిరి ఎన్నికలు ముందు హడావిడిగా టెంకాయలు కొట్టి ప్రజలను మభ్యపెట్టకుండా ఈ నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గం లో అవసరమైన అన్నిచోట్ల రహదారులు,వంతెనల నిర్మాణం చేపట్టాం.తెదేపా మాదిరి మాటల ప్రభుత్వం కాదు,తమది చేతల ప్రభుత్వం,ఈ వంతెనల నిర్మాణం వలన రవాణా మెరుగు పడటమే కాకుండా పలుగ్రామాల మధ్య దూరభారం తగ్గింది.గతంలో వానాకాలంలో రాకపోకలు బందయ్యేవి నేడు ఆ పరిస్థితి ని అధిగమించాం.

పంటనష్టంగా రైతుకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి డిమాండ్

విశాలాంధ్ర-జామి: మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.50వేలును ప్రభుత్వం పరిహారంగా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, ఎస్‌కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోళ్ళలలితకుమారి డిమాండ్ చేసారు.గురువారం మండలంలోని పంట నష్టం జరిగిన అప్పన్నపాలెం, తానవరం గ్రామాలలో ఆమె పర్యటించారు. అప్పన్న పాలెంలో నీటిలో పూర్తిగా తడిచిపోయిన వరి చేనును స్థానిక రైతులు ఆమెకు చూపించి ఆవేదన చెందారు. ఈసందర్భంగా ఆమె రైతులను ఓదార్చారు. అనంతరం తానవరం గ్రామంలోని కళ్ళాల్లో నిల్వ వుంచిన ధాన్యాన్ని రైతులు ఎండబెట్టుకోవడం చూసి చలించిపోయారు. ఆరుగాలం కష్టపడి అందరికీ తిండి గింజలు పండించే రైతులకు ఇటువంటి కష్టాలు రావడం ఎంతో దురదృష్టకరమన్నారు. తానవరం గ్రామంలో 50 ఎకరాలు నీటమునిగిందని, సుమారు 2వేల ధాన్యం బస్తాలు తడిచిపోయాయని రైతులు తెలిపారు. ఈవిషయాన్ని మాజీ ఎమ్మెల్యే నేరుగా జిల్లా వ్యవసాయ అధికారులకు ఫోన్‌లో తెలిపారు. వారిని ఆదుకోవాలని కోరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పక్షపాతిగా ప్రకటనలు చేసుకుంటున్న జగన్‌కు ఈరైతు కష్టాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. తుఫాను ప్రకటన ముందుగా వచ్చినా తగిన ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ జెడ్‌పిటిసి బండారు పెదబాబు, మండల ప్రధానకార్యదర్శి వర్రిరమణ,శిరికి వెంకటరావు, ఎర్నాయుడు,గాడి శివ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మొద్దునిద్ర వీడి రైతుల పంట నష్టంపై స్పందించాలి

వేపాడ : అధికార వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతుల పంట నష్టంపై స్పందించి ఎకరాకు రూ.50 వేలు అందించి రైతులను ఆదుకోవాలని శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నీట మునిగిన వరి పంట పరిశీలనకై సుడిగాలి పర్యటన చేసి పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావ హెచ్చరికలు ముందుగా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తత చేసి తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇంత నాశనం జరిగేది కాదని ఎద్దేవా చేశారు. అలాగే కేంద్రం నుండి జాతీయ విపత్తుల నిధుల నుంచి మంజూరైన నిధులు ఏమవుతున్నాయని ఆ నిధులను దారి మళ్ళించకుంటే నేడు రైతులను ఆదుకోవడంలో ఇబ్బంది ఉండదని హితవు పలికారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతుల పంటలకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మండల ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, సీనియర్ నాయకులు కోన సత్య రావు, భోజంకి మహేష్, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, బంగారునాయుడు, దాలినాయుడు మాస్టారు, వేచలపు జగ్గు బాబు, రామకృష్ణ,నాగిరెడ్డి ముత్యాల నాయుడు,రంది మహేష్, గొర్రెపోటు రాము, రంభ శంకరరావు, కార్యకర్తలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెదభోగిలి-1 లో ఏపీకి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకుకావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదభోగిలి-1 గ్రామసచివాలయంలో గురువారం గ్రామసచివాలయందగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయంఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ ఫ్లైన్ బోర్డును ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, సర్పంచ్ జోన్నాడ తేరేజమ్మ, ఎంపీటీసిలు సురగాలగౌరీ కిరణ్, బురిడి కుసుమ కుమారి సూర్యనారాయణ, సెక్రెటరీలు వెంకటరావు, సుధారాణి విఆర్ ఓ లు కుమార్, సింహాచలం, సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రారంభంచేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.అక్కడనుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు.అనంతరం స్థానిక వైఎస్సార్ విగ్రహం దగ్గర ప్రధాన రోడ్డుపై ఏర్పాటుచేసిన వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఎగురవేసారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాలద్వారా ఈసచివాలయంలోగతనాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారా 27కోట్ల89లక్షల రూపాయల పథకాలను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు.రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు పోల ఈశ్వర నారాయణ,కొట్నాన రత్నాకర్,ఆర్వీ పార్థసారథి, ముకుందరావు,పిన్నింటి రామారావు రమణ,కురమాన శ్రీనివాసరావు,రమేష్, గోపాల్,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో రైతులను పరామర్శ చేసిన టీడీపీ ఇంచార్జి విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో మీచౌంగ్ తుఫాన్ వల్ల వరికుప్పలు తడిసిపోవడం, పంటలు మునిగిపోవడంతో పాటు రైతులకు తీవ్రనష్టం జరిగిందని తెలుసుకున్న టిడిపి ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర గురువారం నాడు సందర్శించి పరామర్శించారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే తడిచిన ధాన్యాన్నికూడా రైతుల నుంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపరిహారాన్ని అంచనావేసి తక్షణమే చెల్లింపు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పలుగ్రామాల్లో వర్షానికి తడిచి ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులను ఆయన కలిసి పరామర్శ చేశారు. ఆయనతో పాటు ఆయా మండలాల, గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యేశంబంగి కి ఘన స్వాగతం

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలంలో కోడూరులో గురువారం సాయంత్రం జరిగిన గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేశంబంగి. వెంకటచనా అప్పలనాయుడు, ఆయన సోదరులు వేణుగోపాల్ నాయుడుకు ఎంపీపీ ప్రతినిధి తెం టు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ప్రజలు దప్పు వాయిద్యాలతో కోలాటంతో గ్రామం ముందు మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి, ప్రభుత్వము ఈ నాలుగున్నర సంవత్సరకాలంలో అందిన లబ్ధిని బుక్లెట్ ద్వారా చదివి వినిపించారు. ఈయనతో ఎంపీపీ భోగి గౌరీ, సర్పంచ్ భోగి జ్యోతి, రెడ్డి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ తింటు నారాయణరావు, ఎంపీటీసీ మరిపి శ్రీదేవి, ఎంపీడీవో ఆంజనేయులు, జడ్పిటిసి పెద్దింటి రామారావు, ఐ సి డి ఎస్ పిఓ రాజ్యలక్ష్మి, వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీ కే రుణాలు : కళాజాత ద్వారా ప్రచారం

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో పిట్టాడ, గుర్ల, జిటిపేట, మెంటాడ, చల్లపేట గ్రామాల్లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్వర్యంలో మంగళవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లపేట డిసిసిబి బ్రాంచి మేనేజర్ పాండ్రంకి శ్రీనివాసురావు మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీ తో మహిళా సంఘాలు, గృహ నిర్మాణ కోసం,బంగారు నగలు,చదువు నిమిత్తం రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇటీవల చల్లపేటలో బ్రాంచి ఏర్పాటు చేయడం జరిగింది.ఈనేద్యంలో బ్రాంచిలో ఖాతాలు నమోదు చేసుకుని బ్యాంకు అభివృద్ధి కి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో మెంటాడ పిఏసిఎస్ సిఇఓ వి ప్రసాదరావు, సిబ్బంది పతివాడ విశ్వేశ్వరరావు,మహంతి రాంమోహన్, వార్డు మెంబర్ సిరిపురం గోవిందా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామి సంకల్పం సీఎం జగనన్నకు సిద్ధిస్తుంది: ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శ్రీవేంకటేశ్వర స్వామి సంకల్పం సి.ఎం. జగన్మోహన్ రెడ్డికి సిద్ధిస్తుందని, మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కాంక్షించారు. దృఢమైన సంకల్పముతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహొ జగనన్న పాదయాత్రలో భాగముగా గురువారం అనగా 30వ రోజు ఉదయం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు గ్రామంలో గల బేసైడ్ షాపింగ్ మాల్ కమ్ ఫంక్షన్ హాలు వద్ద నుండి బయలుదేరి మూలగుంటపాడు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలు వరకు 11 కి.మీల దూరం తనతో పాటు ఎస్.కోటకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు ప్రజలు ఒక్కసారి గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, వాటిలో ఎన్ని నెరవేర్చారో చూడాలని హితవుపలికారు. ఇక 2019 నుండి ఇప్పటి వరకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు బేరీజు వేసుకుని చూడాలని పిలుపునిచ్చారు. దీన్నిబట్టి శ్రీవేంకటేశ్వర స్వామి దయ ఈ ప్రభుత్వం పై ఉండాలని, జగన్మోహన్ రెడ్డి మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి కావాలన్న తన సంకల్పం నెరవేరుతుందని స్పష్టం చేశారు.

పంచాయితీల పాలనపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో పంచాయతీల పాలనపై పంచాయతీ, సచివాలయ అధికారులకు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఎస్‌కోట ఇవోపిఆర్‌డి కె.లక్ష్మి సూచించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ డిజిటల్అసిస్టెంట్‌లకు పంచాయతీ పరిపాలన, అడ్మినిస్ట్రేషన్, పంచాయతీలకు ఆదాయఅన్వేషణ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈశిక్షణా కార్యక్రమానికి రిసోర్స్‌పెర్సన్‌గా వచ్చిన ఆమె పంచాయితీలో వివిద రకాల విదులు,సమస్యలు, నిధుల ఖర్చులు, నిధులు సేకరణ వంటి అంశాలపై క్షుప్తంగా అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ఎంపిడివో ఎం.సతీష్ మాట్లాడుతూ ప్రతీ కార్యదర్శి తమ పరిదిలోని పంచాయతీల పాలనపై పూర్తి స్థాయి దృష్టిసారించి ప్రజలకు తగిన సేవలు అందించాలని సూచించారు. జామి ఇవోపిఆర్‌డి శ్రీదేవి మాట్లాడుతూ అన్ని పంచాయతీల కార్యదర్శులు ముందుగా తమ పరిదిలోని సచివాలయఉద్యోగులకు పలువిషయాలలో సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ ఎవో నరసింహం తదితరులు పాల్గొన్నారు.

తామరకండి - బక్కుపేటరహదారి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని తామరకండి - బక్కుపేట గ్రామాల మధ్య గల మట్టి రహదారిపై పక్కా రోడ్డు నిర్మాణం కొరకు రూ.20లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే జోగారావు గురువారం నాడు జరుగుతున్న పనులను పరిశీలించారు.త్వరిత గతిన పూర్తి చేయాలని గుత్తేదారుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, జిల్లా పార్టీ కన్వీనర్ పోల ఈశ్వర నారాయణ, ఎన్ రామకృష్ణ,స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసరావు, పి ఎస్ ఎన్ చైర్మన్ మూడడ్ల మన్మధరావు, మాజీ సర్పంచ్ మూడడ్ల శంకర్రావు, వైసీపీ సీనియర్ నాయకులు ఆర్వీ, వై స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బల్లకృష్ణాపురం ఉప సర్పంచ్ బల్ల జగన్నాథం కుటుంబాన్ని పరామర్శించారు. ఆతని తండ్రి మరణించిన సంగతి తెలుసుకొని పరామర్శ చేశారు.

మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే బొత్స సమీక్ష

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో తుఫాన్ వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి తదితర పంటలు పరిస్థితిపై ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులతో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సమీక్షించారు రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మొలకలు వచ్చిన రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయటం జరుగుతుందని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అప్పల నరసయ్య చెప్పారుఅనంతరం గంట్యాడ మండలంలో పలు గ్రామాలలో గురువారము ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విస్తృతంగా పర్యటించారు. కొండ తామరపల్లి గ్రామంలో వర్షాలు కారణంగా నీట మునిగిన వరి పంటను పరిశీలించారు రైతులు తమ యొక్క సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు అనంతరం తాటిపూడి లో ఉన్న గొరుపోటి బుచ్చప్పారావు జలాశయాన్ని ఎమ్మెల్యే అప్పుల నరసయ్య పరిశీలించారు జలాశయం లో నీటిమట్టాన్ని పరిశీలించారు జలాశయానికి వస్తున్న వాటర్ విషయమై ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు తాటిపూడి జలాశయం దిగువన ఉన్న గోరుపోటు బుచ్చ అప్పారావు విగ్రహ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని ఎమ్మెల్యే బొత్స పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పీరు బండిహైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రీనరసింహమూర్తి ఏఎంసీ చైర్మన్ వేమలిముత్యాల నాయుడు వైసీపీ సీనియర్ నాయకులు నారాయణ మూర్తి రాజు తహసీల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి ఎంపీడీవో భవాని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో గురువారం పార్వతీపురం బైపాస్ రోడ్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా షాప్ టు షాప్ వెళ్లి చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ముఖ్యంగా మహిళలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గుంట్రెడ్డి రవి కుమార్, మజ్జి వెంకటేష్, నాయకులు కోలా మధు (క్లస్టర్), పోలా సత్యనారాయణ, డా. బాను ప్రసాద్, కౌన్సిలర్లు బడే గౌరినాయుడు, తాతపూడి వెంకటరమణ, కోరాడ నారాయణరావు, రౌతువేణు నాయుడు రెడ్డి సిమల్ నాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించిన మండల నాయకులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలొ గురువారం పూనువలస గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పరిపాలనకి దిక్సూచిగా మారారని తెర్లాం మండల నాయకులు పేర్కొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకువచ్చేందుకు సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు.

కృష్ణాపురంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రపై అవగాహన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై బీజేపీ నేతలు గురువారం అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న పథకాలను ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు. కార్యక్రమంలో బిజెపి ఎస్ కోట నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా నరేంద్ర మోడీ అనేక పథకాలు పెట్టారన్నారు. మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డి.సూర్యారావు మాట్లాడుతూ పేదలు మహిళలు విద్యార్థులు రైతన్నలు సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోడీ అనేక పథకాలు తెచ్చారని కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యామినీదేవి, కార్యదర్శి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, కార్యక్రమం కోఆర్డినేటర్ లోక్నాథ్ తదితర్లు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై శాశ్వత యాజమాన్య హక్కులు

జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసైన్డ్ భూములపై శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. అసైన్డ్ భూములకు హక్కుల కేటాయింపు, ఈ ప్రక్రియలో తిరస్కరణకు గురైన అంశాలపై తాశిల్దార్లకు, డిప్యూటీ తాశిల్దార్లకు గురువారం కలెక్టరేట్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. తిరస్కరించిన భూములపై మండలాల వారీగా జెసి సమీక్షించి కారణాలను తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, అసైన్డ్ భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించి, వాటిపై శాశ్వత యాజమాన్య హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఇటీవల నిర్దేశించిన అంశాలను వివరించారు. 2003 సంవత్సరం కంటే ముందు ఇచ్చిన భూములకు మాత్రమే ఈ ఆదేశాలు వర్తిస్తాయని జెసి చెప్పారు. ఆ భూమి ఖచ్చితంగా అసైన్డ్ అయి ఉండాలని, లబ్దిదారుని యాజమాన్యంలోనే ఆ భూమి ఉండి ఉండాలని, 22 ఏ జాబితాలో ఉన్న భూములకు మాత్రమే ప్రభుత్వం జారీ చేసిన జీఓ వర్తిస్తుందని జెసి స్పష్టం చేశారు. ఆ భూమి అసైన్‌మెంట్ జరిగి 20 సంవత్సరాలు పూర్తయి ఉండాలని చెప్పారు. డికెటి పట్టాలే కాకుండా, ప్రొవిజనల్ పట్టాలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అర్హత ఉన్నవారికి వారి భూములపై శాశ్వత హక్కులు కల్పించి ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ రైతులకు మేలు చేకూర్చాలని జెసి కోరారు. ఈ వర్క్‌షాపులో ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓలు పాల్గొన్నారు.

ఉద్యోగుల వివరాలను సత్వరం అందజేయాలి : డిఆర్వో వెంకటరావు



విశాలాంధ్ర-పార్వతీపురం: 2024సాధారణ ఎన్నికలకు సంబంధించి సిబ్బంది ఉద్యోగుల వివరాలను తక్షణమే పంపించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి మాట్లాడుతూ జిల్లాలో గల ఉద్యోగుల వివరాలన్నింటిని ట్రెజరీ నుండి తీసుకోవడం జరిగిందని, కాబట్టి ప్రతిశాఖ వారికార్యాలయంలో పనిచేయుచున్న ఆఫీసు సబార్డినేట్స్ మినహా జూనియర్ అసిస్టెంటు/రికార్డు అసిస్టెంటు స్థాయివరకు ప్రతి ఒక్కరి వివరాలు పంపించాలని తెలిపారు. తీవ్ర వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు, ఎన్నికలలు లోపుల రిటైర్మెంటుగల ఉద్యోగులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు. సిబ్బంది వివరాలు పంపించుటలలో నిర్లక్ష్యం వహించినా, పూర్తివివరాలు పంపించకపోయినా ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంగామని తెలిపారు.

మిచౌంగ్ తుపాన్ వర్షంలో తడిసిన ధాన్యం, నష్టపోయిన కూరగాయల తోట రైతులను పరిశీలించిన రైతు సంఘం, సిపిఎం నాయకులు.....

రైతులను ఆదుకోవాలని డిమాండ్.....



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : నిన్నటి మిచౌంగ్ తుఫాన్ దాటికి పార్వతీపురం మండలం దిబ్బగుడ్డి వలసలో తడిచిన పైరాన తిరుపతి తదితర రైతుల 100 బస్తాల ధ్యానం, సంగంవలసలో వర్షం వలన నష్ట పోయిన కూరగాయల రైతులను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, సంఘ నాయకులు శంకర్రావు, శివున్నాయుడులు కూరగాయల రైతులు కర్రి సింహాచలం మర్రి అప్పన్నలతో కలిసి మూడు రోజులు వర్షం వలన క్యాబేజీ తోటను పరిశీలించారు. క్యాబేజీ పురుగు పట్టి నష్టం జరిగిందని టమాట మట్టిలో కలిసి తీవ్ర నష్టం జరిగిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ పౌష్టికాహారమైన కూరగాయలను అందించిన రైతులని ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ ఆదుకోవడంలో విఫలమైందని వీరికి విత్తనాలు ఎరువులు సబ్సిడీగా ఇవ్వాలని కోరారు. తుఫాను కారణంగా తడిసిన రంగు మారిన ధాన్యాన్ని ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారం ప్రభుత్వం షరతులు లేకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, కూరగాయలు రైతుకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం, సిపిఎం పార్టీ నాయకులు కోరారు.

వరిపంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎస్.కోట ఎంపీపీ, వైస్ ఎంపీపీలు



విశాలాంధ్ర-శృంగవరపుకోట : మిచాంగ్ తుఫాను భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, వరి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాల వారికి అండగా ఉంటుందని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు భరోసానిచ్చారు. ఎస్.కోట మండలం లోని రేవళ్లపాలెం తదితర ప్రాంతాల్లో నీటమునిగిన వరి పంటను ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి వైస్ ఎంపీపీ సుధారాజు, ఎంపీపీ సోమేశ్వరరావు తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఈ ప్రభుత్వంలో ఏ రైతుకు అన్యాయం జరగదని, ప్రభుత్వం రైతులను తప్పక ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సంది సోమేశ్వరరావు, స్థానిక సర్పంచ్ జాగరపు కృష్ణమ్మ, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, నాయకులు రామకృష్ణ, జాగరపు చెల్లంనాయుడు, రాయవరపు వెంకటరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేయాలి

అధికారులకు జెడ్పీ ఛైర్మన్ సూచన

జిల్లా కలెక్టర్, జె.సి.లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం

వివిశాలాంధ్ర విజయనగరం : తుఫాను ప్రభావంతో కురిసిన భారీవర్షాల కారణంగా జిల్లాలో రైతుల వద్ద నుంచి తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను ఆదుకొనేందుకు వీలుగా నిబంధనలు సడలించే అవకాశం వున్నందున జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటపుడు వాటిని కొనుగోలు చేసే సమయంలో తడిసిన, రంగుమారిన ధాన్యం తిరస్కరించకుండా కొనుగోలు చేసేలా ఆదేశాలివ్వాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు కుప్పలుగా నిల్వ చేసిన ధాన్యం కొంతమేరకు దెబ్బతిన్నదని, యీ ధాన్యం కొనుగోలుచేసి రైతులను ఆదుకోవలసి వుందన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులతో సమావేశమై చర్చించారు. జిల్లాలో కొన్ని మండలాల్లో బ.ారీ వర్షాల కారణంగా పొలాల్లో కుప్పలుగా వేసి వున్న వరి పంట కొంతమేరకు దెబ్బతిన్నదని, తేమ శాతం విషయంలో కొంతమేరకు నిబంధనలు సడలించి కొనుగోలు చేయాల్సి వుందన్నారు. వారం రోజుల అనంతరం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే అవకాశం వున్నందున కొనుగోలు కేంద్రాలన్నింటినీ వెంటనే తెరచి సిద్ధం చేయాలని పౌరసరఫరాల సంస్థ అధికారులకు సూచించారు. జిల్లాలో తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతాంగానికి నష్టం జరకకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు వెంటనే చర్యలు చేపడదామన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ వి.టి.రామారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

అయ్యా సాగులోనే ఉన్నాం పట్టాలు ఇప్పించండి

ఈనెల 25 లోపు పట్టాలు ఇవ్వకపోతే చలో కలెక్టరేట్

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలోని పెదమేడపల్లి గ్రామ చివర్లో సర్వే నెంబర్ 402/1,402/2గల కొండ పోరంబోకు భూమిని మాదిగ కులానికి చెందిన దళితులు కొన్ని ఏళ్ల నుండి సుమారు 120 కుటుంబాలు సాగు చేస్తుండగా గ్రామానికి చెందిన అగ్రకులాలు వీరిని భయభ్రాంతులకు గురిచేస్తూ సాగు ఆటంకానికి గొడవలు రేపుతున్నారని ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని జిల్లా స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు మాకు అనుకూలంగా ఉన్నప్పటికీ గ్రామ నాయకులు మండల స్థాయి నుండి దిగువ స్థాయి అధికారులు మాకు ఆటంకాలు కల్పిస్తూ పట్టాలు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వద్దీ జనార్దన్ రావు అన్నారు. గురువారం సదరు స్థలంలో ఒక్కొక్కరికి 18 సెంట్లు చొప్పున కేటాయించుకొని సాగు చేస్తున్న భూమిలో గొట్లు వేస్తూ సదును చేసుకున్నారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఎళ్ళగా కొండ పోరంబోకు భూమిని చదును చేసుకుని వివిధ రకాల మొక్కలు నాటుకుని అనుభవిస్తున్నాము అని మేము దళితులమనే చిన్న చూపుతో ఎంతమంది మండల స్థాయి అధికారులు మారినప్పటికీ మాకు పట్టాలు ఇవ్వటానికి ఎందుకు సముకుతం చూపించడం లేదో అర్థం కావటం లేదని ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25వ తేదీ లోపు అధికారులు స్పందించి పట్టాలు ఇవ్వకపోతే ఇదే గ్రామం నుండి దళిత కుటుంబాలు అన్ని విజయనగరం గ్రీవెన్స్ కు పాదయాత్ర గా బయలు దేరుతామని పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి వద్దీ చిన్నారావు,సున్నపు ప్రసాద్, వద్దీ లక్ష్మణరావు, వద్దీ అప్పలనాయుడు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.